12-09-2020 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ -మేము శ్రీమతముననుసరించి మా సత్యయుగ రాజధానిని స్థాపన చేస్తున్నామను స్మృతి సదా ఉంటే అపారమైన సంతోషము ఉంటుంది "

ప్రశ్న :- ఈ జ్ఞాన భోజనము ఏ పిల్లలకు జీర్ణమవ్వదు ?

జవాబు :- ఎవరైతే తప్పులు చేసి ఛీ - ఛీ గా(పతితంగా) అయి క్లాసులో వచ్చి కూర్చుంటారో వారికి జ్ఞానము జీర్ణమవ్వదు. వారి నోటితో ఎప్పుడూ భగవానువాచ - కామము మహాశత్రువు అని అనలేరు. వారి మనసు లోలోపలే తింటూ ఉంటుంది. వారు ఆసురీ సంప్రదాయస్థులుగా అవుతారు.

ఓంశాంతి. తండ్రి కూర్చొని ఆత్మిక పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. వారు ఏ తండ్రి? ఆ తండ్రినే పిల్లలైన మీరు మహిమ చేయాలి. వారిని సత్య శివబాబా - సత్య శివ టీచరు - సత్య శివ గురువు అని కూడా మహిమ చేస్తారు. సత్యమైన వారు వారే కదా. మనకు సత్యశివబాబా లభించారని పిల్లలైన మీకు తెలుసు. పిల్లలైన మనమిప్పుడు శ్రీమతమున నుసరిస్తూ ఏకమతస్థులుగా అవుతున్నాము. కనుక శ్రీమతమును అనుసరించాలి కదా. తండ్రి అంటున్నారు - ఒకటేమో దేహీ-అభిమానులుగా అవ్వండి, రెండవది తండ్రిని స్మృతి చేయండి. ఎంతగా స్మృతి చేస్తారో, అంతగా తమ కళ్యాణాన్ని చేసుకుంటారు. మీరు మళ్లీ మీ రాజధానిని స్థాపన చేస్తున్నారు. ఇంతకుముందు కూడా మన రాజధాని ఉండేది. దేవీ దేవతా ధర్మము వారైన మనమే 84 జన్మల తర్వాత ఇప్పుడు అంతిమ జన్మలో సంగమ యుగంలో ఉన్నాము. ఈ పురుషోత్తమ సంగమయుగము గురించి పిల్లలైన మీకు తప్ప మరెవ్వరికీ తెలియదు. బాబా ఎన్నో పాయింట్లు ఇస్తున్నారు. పిల్లలూ బాగా స్మృతి చేస్తే చాలా సంతోషంగా ఉంటారు. కాని తండ్రిని స్మృతి చేసేందుకు బదులు ఇతర ప్రాపంచిక విషయాలలో పడిపోతారు. మనము శ్రీమతముననుసరించి మన రాజ్య స్థాపన చేస్తున్నా మని గుర్తుండాలి. ఉన్నతోన్నతమైన భగవంతునిదే ఉన్నతోన్నతమైన శ్రీమతమని మహిమ కూడా ఉంది. శ్రీమతము ఏం నేర్పిస్తుంది? - సహజ రాజయోగము. రాజ్య పదవి కొరకు చదివిస్తున్నారు. మన తండ్రి ద్వారా సృష్టి ఆదిమధ్యాంతాలను తెలుసుకొని, దైవీ గుణాలు కూడా ధారణ చేయాలి. తండ్రిని ఎప్పుడూ ఎదిరించరాదు. చాలామంది పిల్లలు స్వయాన్ని సేవా యోగ్యులమని తలచి అహంకారములోకి వచ్చేస్తారు. ఇలాంటివారు చాలామంది ఉంటారు. అక్కడక్కడ ఓడిపోయినప్పుడు నషా దిగిపోతుంది. మాతలైన మీరు చదువుకో లేదు. చదివే ఉంటే అద్భుతము చేసి చూపించేవారు. పురుషులలో కొంతమందికి చదవను, వ్రాయను వచ్చు. కుమారీలైన మీరు ఎంతగానో బాబా పేరు ప్రసిద్ధముచేయాలి. ఇంతకుముందు మీరు శ్రీమతముననుసరించి రాజ్యస్థాపన చేశారు. నాటి నుండి

లక్ష్మిగా తయారై ఉంటే ఎంత నషా ఉండాలి.పైసాకు కొరగాని చదువుపై సమర్పణౌతున్నారు (ప్రాణాలనే అర్పిస్తున్నారు). అరే! మీరుపవిత్రంగా అవుతూ మళ్లీ నల్లగా అయ్యేతమోప్రధానత పై మనసునెందుకు లగ్నము చేస్తారు? ఈ శ్మశానము పై మనసునుంచరాదు. మనము తండ్రి నుండి వారసత్వము తీసుకుంటున్నాము. పాత ప్రపంచము పై మనసు ఉంచడం అనగా నరకములోకి వెళ్లడం. తండ్రి వచ్చి నరకము నుండి రక్షిస్తారు. మళ్లీ మీ ముఖాన్ని నరకము వైపు ఎందుకు తిప్పుతారు? మీరు చదివే ఈ చదువు ఎంత సులభమైనది! ఏ ఋషులకు, మునులకు తెలియదు. ఏ టీచరు గాని, ఏ ఋషి గానీ ఎప్పుడూ అర్థము చేయించలేరు. వీరు తండ్రి, టీచరు, గురువు అయ్యారు. ఆ గురువులు శాస్త్రాలువినిపిస్తారు . వారిని టీచరని అనరు. మేము ప్రపంచ చరిత్రను, భూగోళము (హిస్టరీ,జాగ్రఫీని)ను వినిపిస్తామని ఎవ్వరూ చెప్పరు. వారు శాస్త్రాల మాటలే వినిపిస్తారు. తండ్రి మీకు సర్వ శాస్త్రాల సారాన్ని వినిపిస్తారు. అంతేకాక ప్రపంచ చరిత్ర, భూగోళాన్ని కూడా వినిపిస్తారు. ఇప్పుడు ఈ టీచరు మంచివారా? ఆ టీచర్లు మంచివారా? ఆ టీచర్ల నుండి ఎంత చదివినా, ఎంత సంపాదిస్తారు? అది కూడా అదృష్టము ఉంటే మాత్రమే సాధ్యము. చదువుతూ చదువుతూ ఏదైనా ప్రమాదము జరిగి చనిపోతే చదువుసమాప్తమైపోతుంది. ఇక్కడ మీరు ఎంత చదివినా అది వ్యర్థమవ్వదు. ఒకవేళ శ్రీమతమును అనుసరించక విరుద్ధంగా నడుచుకొని మురికి కాలవలో పడినా, చదివిందంతా ఊరకే పోదు.అంతేకాక ఈ చదువు 21 జన్మలకు ప్రాలబ్ధమిస్తుంది. కాని పడిపోయినందున కల్ప-కల్పాంతరాలకు చాలా చాలా నష్టపోతారు. తండ్రి అంటున్నారు - పిల్లలూ ముఖం నల్లగా చేసుకోకండి (అపవిత్రంగా అవ్వకండి). చాలామంది అపవిత్రంగా, ఛీ - ఛీ గా అయి మళ్లీ వచ్చి కూర్చుంటారు. వారికి ఈ జ్ఞానము ఎప్పుడూ జీర్ణమవ్వదు. అజీర్ణమవుతుంది. విన్నదంతా అజీర్ణమైపోతుంది. నోటితో ఎవ్వరికీ భగవానువాచ - కామము మహాశత్రువు, దాని పై గెలుపొందాలి అని చెప్పలేరు. స్వయం వారే విజయంపొందకుంటే ఇతరులకెలాచెప్తారు? లోపల తింటూ ఉంటుంది కదా. వారిని ఆసురీ సంప్రదాయస్థులని అంటారు. అమృతము తాగుతూ తాగుతూ విషము తాగితే 100 రెట్లు అపవిత్రంగా అవుతారు. ఎముక ఎముక విరిగిపోతుంది.

మాతల సమూహము చాలా బాగుండాలి. లక్ష్యమైతే మీ ముందే ఉంది. ఈ లక్ష్మీనారాయణుల రాజ్యములో ఒకే దేవీదేవతా ధర్మముండేదని మీకు తెలుసు. ఒకే రాజ్యము, ఒకే భాష, నూటికి నూరు శాతము పవిత్రత, శాంతి, సుఖాలుండేవి. ఆ రాజ్యమునే తండ్రి ఇప్పుడు స్థాపన చేస్తున్నారు. ఇదే మీ లక్ష్యము. నూటికి నూరు శాతము పవిత్రత, సుఖము, శాంతి, సంపదలు ఇప్పుడు స్థాపనవుతూ ఉన్నాయి. వినాశనము తర్వాత శ్రీకృష్ణుడు మళ్లీ వస్తున్నారని మీరు చూపిస్తారు. సత్యయుగములోని ఒకే

దేవీదేవతా రాజ్యము, ఒకే భాష, పవిత్రత, సుఖము, శాంతి మళ్లీ స్థాపనవుతూ ఉన్నవని స్పష్టంగా వ్రాయాలి. ప్రభుత్వము ఇదే కోరుకుంటుంది కదా. సత్య-త్రేతా యుగాలలో మాత్రమే స్వర్గముంటుంది. కాని మనుష్యులు స్వయాన్ని నరక వాసులమని భావించడం లేదు. ద్వాపర-కలియుగాలలో అందరూ నరకవాసులేనని మీరు వ్రాయండి. ఇప్పుడు మీరు సంగమయుగ వాసులు. ఇంతకు ముందు మీరు కూడా నరకవాసులుగా ఉండేవారు. ఇప్పుడు మీరు స్వర్గవాసులుగా అవుతున్నారు. భారతదేశాన్ని శ్రీమతమనుసారము స్వర్గంగా చేస్తున్నారు. కాని ఆ ధైర్యము, సంఘటితశక్తి ఉండాలి. తిరిగేందుకు వెళ్తే, ఈ



లక్ష్మీనారాయణుల చిత్రము తీసుకెళ్లాలి. ఇది చాలా బాగుంది. ఇందులో ఆది సనాతన దేవీ దేవతా ధర్మము, సుఖ-శాంతుల రాజ్యము, త్రిమూర్తి అయిన శివబాబా శ్రీమతానుసారము స్థాపనవుతూ ఉందని వ్రాయండి. ఈ విధంగా పెద్ద పెద్ద అక్షరాలు వ్రాసిన పెద్ద పెద్ద చిత్రాలుండాలి. చిన్న పిల్లలు, చిన్న చిత్రాలను ఇష్టపడ్తారు. అవే చిత్రాలు ఎంత పెద్దవిగా ఉంటే అంత మంచిది. ఈ లక్ష్మీనారాయణుల చిత్రము చాలా బాగుంది. ఇందులో సత్యమైన త్రిమూర్తి శివబాబా, సత్య శిక్షకుడైన త్రిమూర్తి శివ, సద్గురువైన త్రిమూర్తి శివుడు అని వ్రాయాలి. త్రిమూర్తి అనే పదము వ్రాయకుంటే, పరమాత్మ నిరాకారుడు కదా, వారు టీచరెలా అవుతారని భావిస్తారు. వారికి జ్ఞానము లేదు కదా. లక్ష్మీ నారాయణుల చిత్రము టిన్ షీటు పై తయారు చేసి ప్రతి చోటా ఉంచాలి. ఇప్పుడు స్థాపనవుతూ ఉంది. ఇప్పుడు తండ్రి వచ్చారు. వారు బ్రహ్మ ద్వారా ఏకధర్మస్థాపన చేసి మిగిలిన ధర్మాలన్నీ వినాశనము చేయిస్తారు. పిల్లలకు ఎల్లప్పుడూ ఈ నషా ఉండాలి. చిన్న చిన్న విషయాలలో

ఏకమతంగా కలవకపోతే వెంటనే విడిపోయి, చెడిపోతారు. ఇది జరుగుతూనే ఉంటుంది. కొంతమంది ఒకవైపు, కొంతమంది మరొక వైపు ఉంటారు. మెజారిటీ ఉన్నవారి వైపు నిర్ణయము తీసుకుంటారు. ఇందులో కోపము చేసుకునే విషయమే లేదు. పిల్లలు అలిగి పోతారు. మా మాట వినలేదని అంటారు. అరే! ఇందులో అలిగే పని ఏముంది? తండ్రి అందరిని సంతోషపెట్టే వారు (సముదాయించే వారు). మాయ అందరినీ కోపగించుకునే టట్లు చేసింది. అందరూ తండ్రి పై అలిగి ఉన్నారు. అంతే కాదు - వారికి తండ్రిని గురించే తెలియదు. ఏ తండ్రి అయితే స్వర్గ సామ్రాజ్యమునిచ్చారో, వారిని గురించి ఏ మాత్రమూ తెలియదు. తండ్రి అంటున్నారు - నేను మీకు ఉపకారము చేస్తాను, కాని మీరు నాకు అపకారమే చేస్తారు. భారతదేశ పరిస్థితి ఎలా ఉందో చూడండి. మీలో కూడా నషా ఉండే వారు చాలా కొంతమంది మాత్రమే. ఇది నారాయణీ నషా. మేము సీతా-రాములుగా అవుతామని చెప్పరాదు. మీ లక్ష్యమే నరుని నుండి నారాయణునిగా అవ్వడం. కాని మీరు సీతా-రాములుగా అవ్వడంలోనే సంతోషిస్తారు. ధైర్యము చూపించాలి కదా. పాత ప్రపంచము పై మనసును ఏ మాత్రము లగ్నము చేయరాదు. ఎవరితోనైనా మనసునుంచి మరణిస్తే జన్మ-జన్మాంతరాలు నష్టపోతారు. బాబా ద్వారా స్వర్గ సుఖము లభిస్తున్నప్పుడు మనము నరకములో ఎందుకు పడాలి. తండ్రి అంటున్నారు - మీరు స్వర్గంలో ఉన్నప్పుడు, ఏ ఇతర ధర్మమూ లేదు. ఇప్పుడు డ్రామానుసారము మీ ధర్మము లేనే లేదు. ఎవ్వరూ స్వయాన్ని దేవతా ధర్మము వారిగా భావించరు. మనుష్యులై కూడా తమ ధర్మాన్ని గురించి తమకే తెలియకుంటే వారిని ఏమనాలి? హిందూ అనేది ధర్మమే కాదు. ఎవరు స్థాపించారో కూడా తెలియదు. పిల్లలైన మీకు ఎంతగా అర్థము చేయిస్తున్నారు. నేను మృత్యువుకే మృత్యువు, కాలులకు కాలుడైన మహాకాలుడను. నేను అందరినీ వాపస్ తీసుకెళ్లేందుకు వచ్చానని తండ్రి అర్థం చేయిస్తున్నారు. పోతే బాగా చదువుకున్నవారు విశ్వానికి యజమానులుగా అవుతారు.ఇప్పుడు ఇంటికి పదండి. మీరు నివసించేందుకు ఇది తగినది కాదు. ఆసురీ మతమునసనుసరించి చాలా మురికి చేసేశారు. తండ్రి అయితే ఇలాగే చెప్తారు కదా. విశ్వానికి అధికారులుగా ఉండే భారత వాసులైన మీరు ఇప్పుడు ఎన్నో దెబ్బలు తింటూ ఉన్నారు. సిగ్గు లేకుండా ఉన్నారు. బాగా అర్థము చేసుకున్నవారు కూడా మీలో కొంతమంది ఉన్నారు. నెంబరువారుగా అయితే ఉన్నారు కదా. చాలామంది పిల్లలు నిద్రలో ఉంటారు. వారికి ఖుషీ పాదరస మీటరు పెరుగదు. బాబా మనకు మళ్లీ రాజధానిని ఇస్తారు. తండ్రి అంటున్నారు - ఈ సాధువులు మొదలైనవారిని కూడా నేనే ఉద్ధరిస్తాను. వారు స్వయానికి గానీ, ఇతరులకు గానీ ముక్తి నివ్వలేరు. సత్యమైన గురువు ఆ సద్గురువు ఒక్కరే. వారు సంగమ యుగంలో వచ్చి అందరికీ సద్గతినిస్తారు. నేను కల్పము యొక్క ప్రతి సంగమ యుగంలో,

ప్రపంచమంతటినీ పావనంగా చేయవలసినప్పుడు వస్తానని తండ్రి చెప్తున్నారు. తండ్రి సర్వశక్తివంతులని వారు చేయలేనిదేమీ లేదని మనుష్యులు భావిస్తూ ఉంటారు. అరే! పతితులను పావనంగా చేయమని పిలిచినప్పుడు నేను వచ్చి కేవలం పవిత్రంగా చేస్తాను. ఇక నేనేమీ చేయను. రిద్ధి - సిద్ధులు(తాంత్రిక విద్యలు) చేయువారు అనేకమందిఉన్నారు. నరకాన్ని స్వర్గంగా చేయడమే నా పని. అది ప్రతి 5 వేల సంవత్సరాల తర్వాత తయారౌతుంది. ఈ విషయాలు మీకు మాత్రమే తెలుసు. ఆదిసనాతనమైనది దేవీదేవతా ధర్మము. మిగిలిన ధర్మాలన్నీ దాని వెనుక వచ్చినవే. అరవింద్‌ఘోష్ ఇప్పుడిప్పుడు వచ్చినా వారి ఆశ్రమాలు ఎన్ని తయారైనాయో చూడండి. అక్కడ నిర్వికారులుగా అయ్యే మాటే లేదు. గృహస్థ వ్యవహారములో ఉంటూ పవిత్రంగా ఉండలేరని వారు భావిస్తారు. గృహస్థ వ్యవహారములో ఉంటూ ఈ ఒక్క జన్మ పవిత్రంగా ఉండమని తండ్రి చెప్తున్నారు. జన్మ-జన్మాంతరాలు మీరు పతితులుగా ఉన్నారు. ఇప్పుడు నేను మిమ్ములను పావనంగా చేసేందుకు వచ్చాను. ఈ అంతిమ జన్మలో పవిత్రంగా అవ్వండి. సత్య-త్రేతా యుగాలలో వికారాలే ఉండవు.



ఈ లక్ష్మీనారాయణుల చిత్రము, మెట్ల చిత్రము చాలా మంచి చిత్రాలు. ఇందులో సత్యయుగంలో ఒకే ధర్మము, ఒకే రాజ్యముండేదని వ్రాసి ఉన్నారు. చాలా యుక్తిగా అర్థము చేయించాలి. వృద్ధ మాతలకు కూడా నేర్పించి తయారుచేయాలి - ఎగ్జిబిషన్‌లో వారు కొంతైనా చెప్పగలగాలి. ఎవరికైనా ఈ చిత్రము చూపించి, వీరి రాజ్యముండేది కదా అని చెప్పండి. ఇప్పుడైతే లేదు. తండ్రి అంటున్నారు - ఇప్పుడు మీరు నన్ను స్మృతి చేస్తే మీరు పావనంగా అయి పావన ప్రపంచములోకి వెళ్ళిపోతారు. ఇప్పుడు పవిత్ర ప్రపంచము

స్థాపనౌతూ ఉంది. చాలా సహజము. వృద్ధ మాతలు కూర్చొని ప్రదర్శనీలో అర్థం చేయిస్తే అప్పుడు మీ పేరు ప్రసిద్ధమవుతుంది. కృష్ణుని చిత్రములోని వ్రాత కూడా చాలా బాగుంది. ఇది తప్పకుండా చదవమని చెప్పాలి. దీనిని చదివితేనే మీకు నారాయణీ నషా లేక విశ్వానికి మాలికులయ్యే నషా ఎక్కుతుంది(పెరుగుతుంది) అని చెప్పండి.

తండ్రి అంటున్నారు - నేను మిమ్ములను ఈ లక్ష్మీనారాయణుల వలె తయారు చేస్తాను. అందువలన మీరు కూడా ఇతరుల పై దయాహృదయులుగా ఉండాలి. మీ కళ్యాణ జరిగినప్పుడేఇతరుల కళ్యాణము కూడా చెయ్యగలరు. వృద్ధ మాతలకు ఇలా నేర్పించి తెలివిగలవారిగా చేయండి - బాబా ప్రదర్శనీలకు 8-10 మంది వృద్ధ మాతలను పంపమంటే వెంటనే వెళ్లాలి. ఎవరు చేస్తారో వారే పొందుతారు. ఎదురుగా లక్ష్యాన్ని చూసి మనము ఈ శరీరాన్ని వదిలి విశ్వానికి యజమానులుగా అవుతామని సంతోషిస్తారు. ఎంతగా స్మృతిలో ఉంటారో, అంతగా పాపాలు నశిస్తాయి. కవరు పై ఒకే మతము, ఒకే దైవీ రాజ్యము, ఒకే భాష...... అని ప్రింటు వేసి ఉన్నారు కదా. ఇది త్వరగా స్థాపనౌతుంది. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. ఎప్పుడూ పరస్పరములో గాని, తండ్రి పై గాని కోపపడి అలగరాదు. తండ్రి సముదాయించుటకు వచ్చారు. అందువలన ఇప్పుడు అలగరాదు. తండ్రిని ఎదిరించరాదు.
2. పాత ప్రపంచం పై పాత దేహము పై మనసునుంచరాదు. సత్యమైన తండ్రి, సత్యమైన టీచరు, సత్య గురువుతో సత్యముగా ఉండాలి. సదా ఒక్కరి శ్రీమతము పై నడుస్తూ దేహీ-అభిమానులుగా అవ్వాలి.

వరదానము :- " ఆదిరత్నాన్ని అను స్మృతి ద్వారా మీ జీవిత విలువను తెలుసుకునే సదా సమర్థ భవ "

ఎలాగైతే బ్రహ్మాబాబాను ఆదిదేవుడని అంటారో అలా బ్రహ్మాకుమార, బ్రహ్మాకుమారీలైన మీరు కూడా ఆదిరత్నాలు, ఆదిదేవుని పిల్లలు మాస్టర్ ఆదిదేవులు. ఆదిరత్నాలమని భావిస్తేనే మీ జీవిత విలువను తెలుసుకోగలరు. ఎందుకంటే ఆదిరత్నాలు అనగా ప్రభువు యొక్క రత్నాలు, ఈశ్వరీయ రత్నాలు - కనుక ఎంత విలువైనవారిగా అయ్యారు! అందువలన సదా స్వయాన్ని ఆదిదేవుని పిల్లలము, ఆదిదేవులము, ఆదిరత్నాలమని భావించి ప్రతి కార్యాన్ని చేస్తే సమర్థ భవ అనే వరదానము లభిస్తుంది. కొంచెం కూడా వ్యర్థంగా పోదు.

స్లోగన్ :- “ ఎవరైతే మోసపోయేందుకు ముందే పరిశీలించి స్వయాన్ని రక్షించుకుంటారో, వారే జ్ఞానయుక్త ఆత్మలు. ”

-: ఓంశాంతి :-